నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం 16-2-2024 పేజీలు 10
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




# జగన్ 420.. సలహాదారులు 840లు!






## ఉత్తరాంధ్రను ఒక సామాజిక వర్గానికి దత్తత
### బొత్స కుటుంబం ఒక కేన్సర్ గడ్డ రేడియేషన్ ఇవ్వాల్సిందే
### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**చీపురుపల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** జగన్ ఒక 420 అయితే సలహాదారులు 840 లని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. శంఖారావం సభ స్థానిక శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారి ఆలయ సమీపంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అధ్యక్షతన గురువారం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సలహాదారుల పేరుతో ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోనే అతి చెత్త క్యాబినెట్ గా గుర్తింపు వైసీపీ ప్రభుత్వానికి వచ్చిందని, అందులో బుగ్గన, పెద్దిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అంబటి, కె నాగేశ్వరరావు, అమర్నాథ్, బొత్స వంటి వారు మంత్రులుగా వున్నారని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రా ను విజయసాయి రెడ్డి, వై వి సుబ్బారెడ్డి లాంటి ఒక సామాజిక వర్గానికి దత్తత చేసి దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి బొత్స కుటుంబం ఒక కేన్సర్ గడ్డ మాదిరిగా తయారైందని, ఇక్కడ ఏమి అభివృద్ధి చేశారని విశాఖపట్నం ఎంపీగా వైసీపీ పంపిందని ప్రశ్నించారు. ఈ కేన్సర్ గడ్డ కు జిల్లా ప్రజలు బట్టన్ నొక్కి రేడియేషన్ ఇవ్వాల్సిందే నని పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో బొత్స చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఒక రైల్వే బ్రిడ్జి కూడా సకా లంలో నిర్మించలేకపోయారని విమర్శించారు. ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నా పార్లమెం టులో ఈ విషయాన్ని ఎందుకు ప్రశ్నించలే దన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చెయ్యాల్సిన నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. బొత్స హౌసింగ్ మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అవినీతి అందరికీ తెలుసన్నారు. భారీ పరిశ్రమల మంత్రిగా పనిచేసినప్పుడు వోక్స్ వేగన్ కుంభకోణం జరగలేదా అని ప్రశ్నించారు. ఒక్క పరిశ్రమను జిల్లాకు, నియోజకవర్గానికి తీసుకురాకపోగా వచ్చిన పరిశ్రమను వెనక్కి పంపే ఘనత బొత్స దేనన్నారు. అవినీతి కోసమే పెన్ను విని యోగించే మంత్రి బొత్స సత్యనారాయణ అని విమర్శించారు. నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. తోటపల్లి ప్రాజెక్టును 90శాతం పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వం దాని నిర్వహణను కూడా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల్లో దొంగ ఓట్లతో విజ యం సాధించడం కోసం వైసీపీ నాయకులు కుట్ర పన్నుతున్నారని, ఒక్క సజ్జల ఇంట్లోనే రెం డు చోట్ల ఓట్లు నమోదు చేసిన విషయాన్ని మిగతా 10లో

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అవిరళ కృషి



### కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల
### డీఎల్బీ గ్రౌండ్లో రూ.2.25 కోట్లతో 1589 మంది దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ
### భాగస్వామ్యమైన ఎంపీ జీవీఎల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎండీ, జాయింట్ కలెక్టర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్:** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవిరళ కృషి చేస్తున్నాయని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల పేర్కొన్నారు. ఎ.డి.ఐ.పి. (అసిస్టెన్స్ టు డిజెబుల్డు పర్సన్స్ ఫర్ పర్చేజ్ /ఫిట్టింగ్ ఆఫ్ ఎయిడ్స్/ అప్లియెన్స్) పథకం కింద గురువారం విశాఖపట్టణంలోని కైలాసపురం డీఎల్బీ గ్రౌండ్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శిబిర్ పేరుతో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఎండీ కుమార్ రాజా, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లాలోని దివ్యాంగులకు అందజేశారు. రూ.2.25 కోట్లతో మిగతా 10లో





# దేశానికే ఆదర్శం వాలంటీర్ వ్యవస్థ

### వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు
### ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ -10,817 మందికి సేవా మిత్ర, రత్న, వజ్ర పురస్కారాలు -పనితీరే ప్రామాణికంగా పురస్కారాలుకు ఎంపిక



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్:**రాష్ట్రంలోని వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, ఈ వ్యవస్థ రాష్ట్ర ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు చేకూరాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆకాంక్షించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుండి లాంఛనంగా ప్రారంభించగా, జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని మిగతా 10లో

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు కృషి

### జీవీఎంసీ రాబడిని పెంచే మార్గాలు అన్వేషిస్తాం
### అనకాపల్లిలో పచ్చదనం, ప్రశాంత వాతరణం ఎర్పాటు- జోన్ కమిషనర్ అయ్యప్ప నాయుడు.



**అనకాపల్లి, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్:** జీవీఎంసీ అనకాపల్లి జోన్ లో రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా, ఎటువంటి గొడవలు లేకుండా నిర్వహించేందుకు బదిలీల్లో భాగంగా జీవీఎంసీ అనకాపల్లి జోన్ కు వచ్చానని నూతన కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు అన్నారు. గురువారం ఆయన నేటి దిన పత్రిక సూర్యతో మాట్లాడుతూ అనకాపల్లి జోన్లో ఇప్పటికే రహదారుల విస్తరణ మెరుగ్గా జరుగుతుందని, ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ పనులు, డివైడర్ పై మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా జీవీఎంసీ పరిధిలోని ప్లానింగ్, నిర్వహణ అనేవి వేరుగా డిపార్ట్మెంట్ పరిధిలో ఉంటాయని అవి నేను పర్యవేక్షిస్తుంటానని శానిటేషన్, రెవెన్యూ ప్రధానంగా నేను జవాబుదారీగా నిర్వహిస్తుంటానని అని అన్నారు. ఇప్పటికే జీవీఎంరాబడి పెంచేందుకు అవసరం అయిన మార్గాలను అన్వేషిస్తున్నానని, ఇక రెసిడెన్షియల్ ఏరియాలో నిర్వహిస్తున్న కమర్షియల్ వ్యాపారాల అనుమతులు, పన్నులను పరిశీలించాలని అన్నారు. అలాగే ఖాళీగా ఉన్న జీవీఎంసీ మిగతా 10లో

# పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

### మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్, 18 నుంచి 30 వరకు టెన్త్ షెడ్యూల్
### 138 కేంద్రాల్లో హాజరుకానున్న 31,379 మంది విద్యార్థులు
### ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జేసీ కె. మయూర్ అశోక్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్:** జిల్లాలో జరగనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలో మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయని ఈ సందర్భంగా జేసీ పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షలకు మొత్తం 31,379 మంది హాజరవుతున్నారని, వారిలో రెగ్యులర్ విద్యార్థులు 28,367 మంది, ప్రైవేట్ విద్యార్థులు 3,012 మంది ఉన్నారని చెప్పారు. రెగ్యులర్ మిగతా 10లో

# వాలంటీర్ల సేవలు వెలకట్ట లేనివి

### జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది చేపట్టిన "వాలంటీర్లకు వందనం కార్యక్రమం" పై గుంటూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రసారమైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులు, వాలంటీర్లతో కలిసి వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పథకాలను ఇంటింటికి అందజేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది వాలంటీర్లకు అభినందన కార్యక్రమం నిర్వహిస్తున్నదని చెప్పారు. వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మరింత మంచి మిగతా 10లో

# విశాఖ తూర్పులో వెలగపూడి గెలుపు కోసం పని చేస్తాం

### ఎంవీవీని ఓడిరచేందుకు ఎంతదూరమైనా వెళ్తాం-ఎమ్మెల్సీ వంశీకృష్ణ ఇంటికి ఎమ్మెల్యే వెలగపూడి
### కొద్దిసేపు చర్చల అనంతరం వంశీ వ్యాఖ్యలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్:** ఇన్నాళ్లూ ఉప్పు, నిప్పులా ఉండే ఎమ్మెల్యే వెలగపూడి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ గురువారం ప్రాణ స్నేహితుల్లా మారిపోయారు. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి..నగరంలోని వంశీకృష్ణ శ్రీనివాస్ ఇంటికి వచ్చి కొద్దిసేపు భేటీ కావడం చర్చనీయాంశమైంది. వంశీకృష్ణ జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నాక విశాఖలోని టీడీపీ%--%జనసేన పార్టీల మధ్య అనేక అంశాలు బలపడ్డాయి. తాజాగా వీరిద్దరి కలయికతో ఇరు పార్టీలూ మరింత బలపడే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**వెలకపూడి రాకతో సంతోషం**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ మాట్లాడుతూ వెలగపూడి తన వద్దకు రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తామిద్దరం ప్రత్యర్థులుగా పోటీ చేశామని, వచ్చే ఎన్నికల్లో వెలగపూడి గెలుపు కోసం సంపూర్ణ మద్దతు ఉంటుందని వంశీకృష్ణ ప్రకటించారు. జనసేన-టీడీపీ కూటమే ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆర్థిక నేరస్థుడని, విశాఖలో ఆయన అనేక భూ కుంభకోణాలకు పాల్పడ్డారని వంశీకృష్ణ ఆరోపించారు. చిత్తకార్తె పిచ్చి కుక్కలా వాగితే చూస్తూ మిగతా 10లో



# అక్రమాలకు, దందాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే

### జగనన్న లేఅవుట్‌లలో బినామీల చిట్టా విప్పుతా
### చెరువుల కబ్జాపై చర్చకు సిద్ధం, చరిత్ర మొత్తం బయట పెడతా
### అలజంగిపై సూటిగా సవాల్ విసిరిన టీడీపీ ఇన్‌చార్జ్ బోనెల



**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అలజంగి జోగారావు తీరుతెనులు అందరికీ తెలిసిందేనని ఆధ్యాంతం అక్రమాలకు దందాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన విషయాన్ని సొంత పార్టీలోని నాయకులతోపాటు ప్రజలు ఇబ్బందిగా చర్చించుకున్న విషయాన్ని బహిరంగ రహస్యం అని పార్వతిపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోనెల విజయ్ చంద్ర ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు క్యాడర్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని చేపట్టారు. సమావేశంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు విధానాల పైన తీవ్ర పదజాలంతో ఘాటుగా విమర్శించారు. ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే దానికంటే తన స్వలాభం కోసం అన్యాయుల అక్రమాల ప్రోత్సాహం కోసమే ఎక్కువ సమయాన్ని ఆలోచనను కేటాయించారని అన్నారు. వ్యవస్థాపరమైన ప్రభుత్వ కార్యాచరణలతో పాటు కుటుంబాల వ్యక్తిగత సమస్యలలో చొరబడి ఇరు వర్గాలను రూపాల్లో బెదిరిస్తూ లబ్ధి పొందిన విషయం పట్టణంలో కోడై కూస్తుందని అటువంటి నాయకుడా నారా లోకేష్ ను కామెంట్ చేసేందుకు సరిపోతాడా అంటూ ఎద్దేవా చేశారు. జగనన్న లేఔట్లలో ఎమ్మెల్యే బినామీలు చట్ట విప్పుతానని ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని హౌసింగ్ స్కీముల వెనుక దాగిన స్కాముల గురించి అధికారులతో పాటు నియోజకవర్గ ప్రజలు ఎన్నో విధాలుగా చర్చించుకుంటున్నారని వాటిపై బహిరంగ చర్చకు తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చేతనైతే సమయం ప్రదేశం కేటాయించి చర్చకి రావాలని నేరుగా సవాల్ విసిరారు. ఇకపోతే నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ చర్యలు ఎన్నో ఎమ్మెల్యే ఆదేశాలతో అన్యాయుల కబ్జాకు గురయ్యాయని అధికారులు సైతం నోటిన వేలు మిగతా 10లో

# విశాఖ పాస్‌పోర్ట్ కార్యాలయం ఇక 5జిల్లాలకే పరిమితం

### విజయవాడకు 8జిల్లాల సేవలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్:** విశాఖలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయ (ఆర్పీవో) సేవలు ఇక పరిమితం కానున్నాయి. ఇకపై కేవలం 5జిల్లాల పరిధిలోనే ఈ సేవలందనున్నాయి. విజయవాడలో తాజాగా మరో ఆర్పీవో కార్యాలయం ప్రారంభం కావడంతో ఏపీలో 8జిల్లాల పరిధిలోనే సేవలన్నీ అక్కడే అందనున్నాయి. ఈ మేరకు కేంద్రంలోని విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు విభజితమయ్యాయి. వాస్తవానికి ఉమ్మడి ఏపీలో తొలుత హైదరాబాద్‌లో అన్ని రకాల పాస్‌పోర్ట్ సేవలందేవి. ఆ తర్వాత విశాఖలో రీజినల్ పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రారంభమయ్యాక ఐఆర్ఎస్ అధికారుల్ని ఆర్పీవోగా వేసేవారు. టీసీఎస్ ఆధ్వర్యంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు (పీఎస్కేలు) ప్రారంభమయ్యాక సేవలు మరింత సులభతరమయ్యాయి. ఆఫ్‌లైన్ నుంచి ఆన్‌లైన్‌కు సేవలు మారడం, పోస్టాఫీసుల్లోనూ సేవలు లభించడంతో గ్రామీణ ప్రాంతాలకూ ఈ సేవలు చేరువయ్యాయి. ఏపీలోని 13జిల్లాలు 26జిల్లాలుగా విభజితమైనా సేవల్లో వేగం పెరిగింది.



**లోపాలుంటే విశాఖ రావాల్సిందే**

హైదరాబాద్ నుంచి ఏపీ విభజన అయ్యాక రాష్ట్రంలోని 13జిల్లాల వాసులూ విశాఖ వచ్చేవారు. ముఖ్యంగా ఆన్‌లైన్ సేవలు సులభతరమైనా సేవల్లో ఏవైనా లోపాలుంటే కచ్చితంగా విశాఖలోని ఆర్పీవో కార్యాలయానికి రావాల్సిందే. దీంతో రాష్ట్రంలో ఏమూలన ఉండే వ్యక్తులైనా ఇక్కడకు వచ్చేందుకు ఇబ్బందులు పడేవారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని విజయవాడలో గతంలో పీఎస్కే ప్రారంభించగా, ఇప్పుడు ఆర్పీవో కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలకు విశాఖ కార్యాలయ పరిధిలో సేవలందేలా, ఏపీలోని రాయలసీమ, పల్నాడు, కోస్తాంధ్ర సేవల్ని ఇకనుంచీ విజయవాడ

# నేను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు!

### - సమావేశ మందిరంలో కూర్చున్నా!
### చంద్రబాబులా నేను కుర్చీ లాక్కునే రకం కాదు!
### టిడిపి దద్దమ్మలు ఈ విషయాన్ని గుర్తించాలి
### రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టీకరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్న్యూస్ : 'చంద్రబాబులా నేను కుర్చీ లాక్కునే రకం కాదు. సచివాలయం సమావేశ మందిరంలో కూర్చున్నాను. తాను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు. అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. మంత్రి అమర్నాథ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుర్చీలో కూర్చుని రివ్యూ చేశారంటూ మీడియాలో వస్తున్న కథనాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై గురువారం మిగతా 10లో

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అవిరళ కృషి

(మొదటి పేజీ తరువాయి)

పరికరాలను అలింకో సంస్థ ఆధ్వర్యంలో తయారు చేయగా 1,589 మంది దివ్యాంగులు అధికారుల చేతుల మీదుగా గురువారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. 1,589 దివ్యాంగులకు ఒకే చోట ఇంత మొత్తంలో ఉపకరణాలు పంపిణీ చేయటం ఒక శుభపరిణామమని, దీనికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా.. అని కేంద్ర మంత్రి పుర్షోత్తం రూపాల పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ విజన్, సున్నిత మనస్తత్వం కారణంగానే దివ్యాంగులకు ఇంత స్థాయిలో మంచి జరుగుతుందని అన్నారు. అడిగితేనే గానీ కొంతమంది నేతలు స్పందించరు.. కానీ నరేంద్ర మోదీ అడగకుండానే పేదలకు అన్నీ ఇస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. ప్రజల సుఖాలు, దుఖాల గురించి బాగా తెలిసిన వ్యక్తి రాజుగా (దేశ ప్రధానిగా) ఉండటం మనందరి అదృష్టం అని పేర్కొన్నారు. పేదల కోసం చేసే మంచి పని ఏదైనా విస్తృత ప్రచారం కల్పించాలని ప్రసార మాధ్యమాలనుద్దేశించి అన్నారు.

**దివ్యాంగుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలి : జీవీఎల్**

అంగవైకల్యం అనేది కోరుకుంటే వచ్చింది కాదని.. దురదృష్టం వల్ల వచ్చిందని.. దివ్యాంగుల పట్ల మనమంతా గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు సూచించారు. దివ్యాంగులకు సంబంధించిన కార్యక్రమం విశాఖలో నిర్వహిస్తున్నామని చెప్పగానే కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారని, సహకారం అందించారని గుర్తు చేశారు. వారి ఆమోదంతో రాష్ట్ర, జిల్లా యంత్రాంగం సహాయంతో దివ్యాంగుల సమస్యలు, అవసరాలు తెలుసుకున్నామని చెప్పారు. ఆ మేరకు 1,589 మందికి రూ. 2.25 కోట్లతో 2,925 ఉపకరణాలను తయారు చేయించామని జీవీఎల్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో వికలాంగులు అనే పదం పూర్తిగా తొలగిపోయిందని, దాని స్థానంలో దివ్యాంగులు అనే పదం వచ్చిందని పేర్కొన్నారు. రెండు దఫాల భాజపా పాలనలో సుమారు 45 లక్షల మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించామని, వచ్చే ఐదేళ్లలో మరొక 50 లక్షల మందికి పరికరాలు అందజేస్తామని జీవీఎల్ నర్సింహారావు చెప్పారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్ పోర్టలలో చేపట్టే ప్రతి పనినీ దివ్యాంగులను దృష్టిలో ఉంచుకునే చేపడుతున్నామన్నారు. ఉపకరణాల తయారీలో అలింకో (ఆర్టిఫిసియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు.

**రాష్ట్రంలో రూ.25 కోట్లతో 4వేల మందికి చేయూత : ఎండీ కుమార్ రాజా**

దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక మంచి నిర్ణయాలు తీసుకుందని దానిలో భాగంగానే రూ. 25 కోట్లతో నాలుగు వేల మందికి వివిధ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఎండీ కుమార్ రాజా వెల్లడించారు. దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్లు, మోటరైజ్డ్ త్రిచక్ర వాహనాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,750 మంది దివ్యాంగ విద్యార్థులకు త్రిచక్ర వాహనాలు అందించామని గుర్తు చేశారు. గుంటూరులో ఉన్న బ్రెయిలీ ప్రింటింగ్ కేంద్రం సాయంతో అంధ విద్యార్థుల సహాయార్థం బ్రెయిలీ పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తూ దివ్యాంగులకు పూర్తి స్థాయిలో తోడ్పాటు అందిస్తున్నామని ఎండీ పేర్కొన్నారు.

**రూ.2.25 కోట్లతో 2,925 పరికరాలు : జేసీ**

జిల్లాలోని దివ్యాంగులకు అవసరమైన 2,925 పరికరాలను రూ. 2.25 కోట్లు వెచ్చించి అలింకో (ఆర్టిఫిసియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సంస్థ సహకారంతో తయారు చేయించామని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఈ సంస్థ సహకారంతో ఇప్పటికే విశాఖపట్టణం, విజయనగరం జిల్లాల్లో 13 చోట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహించామని, వారి అవసరాలను గుర్తించి చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ వేదిక ద్వారా 1,589 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నామని జేసీ తెలిపారు. 2,925 పరికరాల్లో 282 మోటరైజ్డ్ సైకిళ్లు, 173 ట్రైసైకిళ్లు, 219 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని పేర్కొన్నారు. క్రచ్చెస్ 657, వినికిడి పరికరాలు 868, వాకింగ్ స్టిక్స్ 146, బ్రెయిలీ కిట్స్ 45, స్మార్ట్ ఫోన్లు 15, సాధారణ సెల్‌ఫోన్లు 10, సీపీ ఛైర్స్ 40, లింబ్స్ ఇతర పరికరాలు 470 వరకు ఉన్నాయని వివరించారుకార్యక్రమంలో అలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింఘ్, విభిన్న ప్రతిభావంతుల శాఖ విశాఖపట్టణం జిల్లా ఏడీ మాధవి, విజయనగరం జిల్లా ఏడీ జగదీష్, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

స్థలాల పై రిపోర్ట్ తయారు చేస్తున్నామని, పన్నులు విధించి జీవీఎంసీ ఆదాయం పెంచుతామని అన్నారు. అందాలపల్లి అనకాపల్లిలో శాశ్వతంగా ఉండేలా ఎక్కడైనా ప్రధాన డివైడర్ పై ఒక వాటర్ ఫౌంటైన్ నిర్మాణానికి చూస్తున్నామని అన్నారు. మంత్రి అమర్నాథ్, ఎంపి సత్యవతిల చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే ప్రారంభోత్సవాలు వారి చేతుల మీదుగా చేయనున్నారని అన్నారు. అలాగే ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎద్దైనా జీవీఎంసీ స్థలాను ఆక్రమణలు జరిగితే నేరుగా గాని ఫోన్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. ఇక ఖాళీగా ఉన్న షాపులు విషయమై సుపరిండెంట్ వద్ద నివేదిక తీసుకొని ఉన్నతాధికారులతో చర్చించి అద్దెలు సవరించడానికి కృషి చేస్తామన్నారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని పరిసరాలను పచ్చటి వాతావరణంతో మరింత అందంగా అనకాపల్లిను మరల్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వివరించారు

# పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల్లో 14,972 మంది బాలురు, 13,294 మంది బాలికలు ఉన్నట్లు తెలిపారు. అలాగే ప్రథమ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షలకు 40,873 మంది విద్యార్థులు, ద్వితీయ ఏడాదికి 41,806 మంది విద్యార్థులు హాజరుకానున్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 138 పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు జరగనుండగా, 93 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు చెప్పారు. 10వ తరగతి పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30 గం.ల నుంచి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు, ఇంటర్ పరీక్షలు ఉదయం 09.00 గం.ల నుంచి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు జరుగుతాయని వెల్లడించారు.జిల్లా సమన్వయ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను విజయవంతం చేయాలని జేసీ కోరారు. నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా అవగాహన కల్పించాలని, విద్యార్థులందరూ ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బందిని నియమించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ ను సరఫరా చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థలకు సరిపడా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. రవాణా శాఖ ద్వారా పరీక్షల ప్రశ్న పేపర్ల పంపిణీకి వాహనాలు ఏర్పాటు చేయాలని జేసీ చెప్పారు.సమావేశంలో డీఈవో ఎల్. చంద్రకళ, ఆర్.ఐ.వో. పి. మురళీధర్, డీవైఈవో బి. రాధ, పోలీస్, జీవీఎంసీ, వైద్యారోగ్య, తపాలా, విద్యుత్, రవాణా, ఏపీఎస్ ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెలగపూడి గెలుపు కోసం పని చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఊరుకోనని, ఇదే పద్ధతి కొనసాగిస్తే ఇంటికొచ్చి తంతానని పరోక్షంగా ఎంవీవీని వంశీ హెచ్చరించారు. సీఎం కూడా ఎంవీవీని కాపాడలేరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశ్య పూర్వకంగానే తనను కార్పొరేటర్‌గా పోటీ చేయించి, గెలిచిన తర్వాత మోసం చేశారని ఎంవీవీని దూషించారు. విశాఖ తూర్పులో ఎంవీవీని ఓడిరచేందుకు తానెంత దూరమైనా వెళ్తానని వంశీ హెచ్చరించారు.

ఆధారాలున్నాయి: వెలగపూడి

అనంతరం ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అనేక భూ కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎంవీవీ కుంభకోణాలకు సంబంధించి తమ వద్ద అధారాలున్నాయని, అవన్నీ త్వరలోనే బయట పెడతామని వెలగపూడి స్పష్టం చేశారు.

# వాలంటీర్ల సేవలు వెలకట్ట లేనివి

(మొదటి పేజీ తరువాయి)

పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు పొందిన గ్రామ వార్డు వాలంటీర్లు 12123 మంది వున్నారన్నారు. వీరికి సర్టిఫికేట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో నగదు పురస్కారాలు అందజేస్తామన్నారు. ప్రభుత్వం వాలంటీర్లకు గతం కంటే ప్రోత్సాహకాలను పెంచిందని సేవా వజ్ర నగదు పురస్కారం పొందిన 40 మందికి రూ. 45 వేల చొప్పున బహుమతి, సేవా రత్న నగదు పురస్కారం పొందిన 171 మందికి రూ. 30 వేలు చొప్పున, సేవా మిత్ర పురస్కారం పొందిన వారు 11192 మందికి రూ. 15 వేల చొప్పున బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. వాలంటీర్లకు వందనం పేరుతో జిల్లాకు కేటాయించిన అవార్డుల మొత్తం రూ. 18,56 కొట్లని ప్రకటించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు వాలంటీర్లు బంగారు ఉమా శంకర్ (దంది వేసి), హేమలత(అరసవల్లి), బంటుపల్లి లక్ష్మణ్ (కొర్ని), గురుగుబల్లి శివాజీ (ఆమదాలవలస), బర్రి లక్ష్మి (పొందూరు), బి.పాపారావు (జలుమూరు), కింజరాపు కిశోర్ (ఎచ్చెర్ల)లకు సేవా వజ్ర పురస్కారాలను కలెక్టర్ ప్రధానం చేశారు. ఈ అవార్డు వారిలో మరింత బాధ్యత పెంచుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏడు రోజుల పాటు వాలంటీర్లకు వందనం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు, గ్రామ/ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా పరిషత్ సీఈఓ డి.వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ గొండు కృష్ణమూర్తి, పొందర, కూరాకుల కార్పొరేషన్ ఛైర్పర్సన్ రాజాపు హైమావతి అప్పన్న, పలువురు అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ 420..సలహాదారులు 840లు

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేశారు. ఏకపక్షంగా వ్యవహరించే అధికారుల చిట్టా తన రెడ్ బుక్కులో ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సంగతి చూస్తామన్నారు. ఇప్పటికే దీనిపై కోర్టుకి వెళ్లి నన్ను అరెస్టు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే తనపై 22 కేసులు నమోదు చేసినట్టు వివరించారు. కష్టంలో ఉన్నప్పుడు పెద్దన్నలా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిలబడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో జనసేన, టీడీపీ కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పదకలైన 20లక్షల ఉద్యోగాలు కల్పన లేదా నిరుద్యోగ భృతి నెలకు మూడువేలు ఇవ్వడం, విద్యార్థులకు ప్రతిఏటా కుటుంబంలో ఎంతమంది చదివితే ఒక్కరికీ రూ. 15వేలు చొప్పున చెల్లించడం, రైతుకలు రూ. 20వేలు చొప్పున ఆర్థిక బరోసా, ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు సరఫరా, 18 నుంచి 59 ఏళ్ల లోపు మహిళలకు నెలకు రూ. 1500 చొప్పున ఆర్థిక భరోసా కల్పించడం, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగున్నర ఏళ్లుగా బొత్స చేసిందేమిటని ప్రశ్నించారు. మంత్రి బొత్స సత్యనారాయణ నియోజకవర్గానికి చుట్టం చూపుగా వచ్చి పోతుంటారని ఎద్దేవా చేశారు. కె పాలవలస, చింతలపేట, రామలింగాపురం గ్రామాల్లో జరిగిన సంఘటనలపై పోరాడిన విషయాన్ని వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్రా నాయికులపైన కూడా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు. వైసీపీ నాయకుల అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చెయ్యడం దారుణమన్నారు. జనసేన, టీడీపీ కలిసి రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి విజినిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక వైసీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. తమ నేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు కష్టపడి పని చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి కిమిడి మృణాళిని, జనసేన పార్టీ జిల్లా నాయకురాలు, నెల్లిమర్ల ఇంచార్జ్ లోకం మాధవి, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# దేశానికే ఆదర్శం వాలంటీర్ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ కె.కె.రాజు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 10,817 మంది వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర బిరుదలతో సన్మానించు కోవడం జరుగుతుందని అన్నారు. గడచిన ఏడాది కాలంగా ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఇస్తున్న పురస్కారాలు ఇవన్నారు. ఏ ఒక్కరి సిఫారసు లేకుండా కేవలం చేసిన పనులను మాత్రమే గుర్తించి అవార్డులను ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా వాలంటీర్లు అందిస్తున్న సేవలను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ఈ పురస్కారాలను అందజేస్తున్న సంగతిని మంత్రి గుర్తుచేశారు. ప్రపంచంలో, దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ఒక్కరూ చేయలేని విప్లవాత్మకమైన, చారిత్రక ఆలోచనను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేశారని కొనియాడారు. రాష్ట్రంలోని 65 లక్షల మందికి ప్రతి నెలా 1వ తేదీన పింఛనును వాలంటీర్లు అందజేస్తున్నారన్నారు. రూ. 2.55 లక్షల కోట్లను డిబిటి ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిందని పేర్కొన్నారు. కోవిడ్, ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ప్రజలకు అండగా నిలిచారాని కొనియాడారు. అనంతరం 32 మందికి సేవా వజ్ర, 115 మందికి సేవా రత్న, 10,670 మంది వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను ప్రకటించి నగదు పారితోషికం, పతకం, ధృవీకరణ పత్రం, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకువచ్చారని, అందులో భాగంగా వాలంటరీ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం మీకు లభించిందని, కోవిడ్, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వాలంటీర్ల సేవలు అమోఘమని ఆమె కొనియాడారు. ఇటువంటి వాలంటీర్లకు సమాజంలో సముచిత స్థానం కల్పించి, తగిన గౌరవాన్ని ముఖ్యమంత్రి అందిస్తున్నారని తెలిపారు. మున్ముందు కూడా ఈ సేవలు కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు. భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక్కో వాలంటీరు ఒక సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు, సామాన్యులకు మంచి చేయాలనే తపన ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 2.50 లక్షల మంది వాలంటీర్లను, 1.50 లక్షల మందిని సచివాలయాల్లో ,50వేల మందిని వైద్య ఆరోగ్య శాఖలో ఇలా 6 లక్షల మందికి ఉపాధి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, నెడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ కె.కె.రాజు, డెప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్, జివిఎంసి కమిషనర్ సీఎం.సాయి కాంత్ వర్మ, అడిషనల్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఇతర జిల్లా అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలకు, దందాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకుని మౌనం దాల్చారని పార్టీ తరపున జెసిబి పట్టుకొని వస్తామని కబ్జాకు గురైన ప్రదేశాలను చూపెడతామని తనవి కాని తన అన్యాయం కానీ కాదని అనుకుంటే తక్షణ తొలగింపుకు సిద్ధం కావాలని అలా జరిగితే బేషరతుగా క్షమాపణ చెప్తానని లేనిపక్షంలో ఎమ్మెల్యే జోగారావు దేనికి సిద్ధపడతారని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో ఎంతోమంది అమాయక ప్రజలకు మెప్పుకోసం మెహర్బానీ కోసం పార్టీ పట్ల ఆసక్తి చూపడం కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి ఒకే పట్టాలను పదిమందికి ఇస్తూ వారి మధ్య చిచ్చురేకిస్తున్న విధానాన్ని తప్పుపట్టారు. త్వరలోనే ఎమ్మెల్యే కుటిల రాజకీయ విధానాలు బహిర్గతమై ఆయనకే శాపంగా మారుతాయని హెచ్చరించారు. బంధాలకు నీళ్లు వదిలి తన అన్యాయులకు కావలసిన వారికి వంద గజాల పైబడి ఇళ్ల స్థలాలను కేటాయించిన ఎమ్మెల్యే అలాగే ట్రస్టులకు ఇతరత్రా కార్యక్రమాలకు తన జోకు సమస్త మాధురి ప్రభుత్వ స్థలాలను ఇస్తూ షో చేస్తున్నారని, అన్ని వివరాలు ఆధారాలతో సైతం తన వద్దన్నాయని అవసరమైన సమయంలో బయటపెట్టి నిజానిజాలను ప్రజలకు తెలియజేస్తానని ఇప్పటివరకు రాజకీయ పరంగా తెదేపా నియోజకవర్గంలో గౌరవ భావాన్ని ప్రదర్శించిందని రేపటి నుంచి చరిత్ర మొత్తం బయటపెట్టి ప్రజాక్షేత్రంలో నిలదీయడం ఖాయమని మరోమారు హెచ్చరించారు.పట్టణంలో అక్రమ సార వ్యాపారంలో నీ పాత్ర ఎంత..?.. పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటనుండి అక్రమ సారా వ్యాపారం ఏరులై పారుతుందని నిరోధించాల్సిన ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు సైతం ఏమీ చేయలేక మౌనం దాలుస్తున్నారని దీని వెనుక ఎమ్మెల్యే పాత్ర స్పష్టంగా ఉందన్న విమర్శలను బోనెల సూటిగా చేశారు.. ప్రజల ప్రాణమానాలను దోస్తులు అక్రమ సారా వ్యాపారం పై మీ పాత్ర లేకపోతే నాలుగునరీలుగా ఎమ్మెల్యేగా తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు. ఎంతోమంది నిర్భాగ్యులు పేదలు నాటు సారా తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఈ పాపం ఎమ్మెల్యేకు బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు. ఐదేళ్లుగా పట్టణ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడంలో చిత్తశుద్ధి లేని ఎమ్మెల్యే జోగారావు డంపింగ్ యార్డ్ తరలింపులో చర్యలు చేపట్టని ఎమ్మెల్యే ఎన్నికలవేళ ప్రతిపక్షాలపై నాయకులపై అభండాలను వేసి ప్రజలను మభ్యపెట్టేందుకు మరోసారి మోసం చేసేందుకు తెగబడుతున్నారని ప్రజలంతా ఆచి చూచి అడుగులు వేసి ఎమ్మెల్యే ఆగడాలను నిలువరించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

ఆరోపణలు కాదు చేతనైతే నిరూపించండి అధికారం మీదే కదా..

గౌరవ మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ బొబ్బిలి చిరంజీవిలు ద్వారపురెడ్డి జగదీష్‌లపై అడపా గడప లేనిపోని నిరాధారమైన ఆరోపణలు చేయడం కాదు అధికారంలో గత ఐదేళ్లుగా మీరే కొనసాగుతున్నారు కదా ఇంతవరకు నిరూపించలేక ప్రజల మెప్పుకోసం ఆరోపణలు చేయడం తగదని చేతనైతే నిరూపించండి అని అలాగే తన పట్ల నిరుద్యోగ యువత నుండి ఉద్యోగాల పేరిట నగదు తీసుకున్నామన్న ఆరోపించడంపై పెద్ద ఎత్తున ఖండించారు ఆరోపణలు కాదు అధికారం ఉంది మీకే కదా నిరూపిస్తే దేనికైనా సిద్ధపడతామని లేని పక్షంలో నియోజకవర్గ నడిబొట్టులో ప్రజల సమక్షంలో దేనికి ఒప్పుకుంటారని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధిగా కాకుండా గారిగా అవతారం ఎత్తి ఇస్తారాజ్యంగా పట్టాలపై ఇబ్బడి ముప్పడిగా సంతకాలు సిఫార్సులు చేసి అమాయక ప్రజలను మభ్యపెట్టి శాస్త్ర స్థాయిలో ఆయా కుటుంబాలు కొట్టుకునే విధంగా ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే చివర అంకంలో వర్గ వైశ్యామ్యాలను సృష్టిస్తూ కుటుంబాల మధ్య చిచ్చులు రేపుతూ వస్తున్నారని ఏదో ఒక దశలో వారందరి పాపం తగిలి కొట్టుకుపోవడం ఖాయమని అది ఎంతో దూరంలో లేదని శాపం పెట్టారు. వెంకంపేట జగనన్న లేఔట్లలో దళితులు పేదలు నిట్టూర్పు.. గొట్టాపు వెంకట్ నాయుడు..పార్వతీపురం మండలం వెంకంపేట పేదలకు కేటాయించిన జగనన్న లేఔట్లలో కోసం సేకరించిన డి పట్టా భూములు భూముల యజమానులు వచ్చారని లోకేష్ సభ సమక్షంలో ఆయా కుటుంబాలు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని ఏకరు పెట్టారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టపు వెంకట్ నాయుడు ఈ సందర్భంగా అన్నారు. లేవోట్ల భూసేకరణలో భాగంగా ఎస్సీలు పేదల కుటుంబాల నుండి తక్కువ ధరకు భూమిని తీసుకొని ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలలో బిల్లులు డ్రా చేసుకున్నారని అధికార పక్ష ఎమ్మెల్యే ఆయనకు సహకరించిన రాజకీయ నాయకులు ఈ దందాకు పాల్పడ్డారని తమకు న్యాయం చేయాలని లోకేష్ వద్ద ప్రస్తావించినట్లు ఆయన తెలిపారు అది నిజం కాకపోతే సేకరించిన భూ యజమానుల వద్ద ఉన్నది ఏ రేట్ కి ప్రభుత్వానికి అప్పగించింది ఏ రేట్ కు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు.మాజీ సైనికులుగా దక్కింది ఐదు ఎకరాలు.. కౌన్సిలర్ కోరాడ నారాయణరావు.. మాజీ సైనికుని కోటాలో పెదమరికి ప్రాంతంలో ప్రభుత్వం తనకు 5 ఎకరాల సాగుకు వినియోగం లేని భూమిని ఉపయోగించుకుంటున్నానని అంతకుమించి ఒక సెంటు భూమి కూడా తాను అన్యాక్రాంతం చేయలేదని అలా కాకుండా తన గుప్పిట్లో మరో ఐదు ఎకరాలు భూమి ఉన్నట్లు ఎమ్మెల్యే జోగారావు ఆరోపిస్తున్నారని దానిని నిరూపిస్తే తనకు గుప్పిట్లో ఉన్న అదనపు 5 ఎకరాలు భూమి నిరుపేద ఎస్సీ ఎస్టీలకు బేషరతుగా ఇచ్చేందుకు తాను సిద్ధమని అలా కాకుండా నిరూపించ లేకపోతే ఎమ్మెల్యే దేనికి బదులు అవుతారని ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కోరాడ నారాయణరావు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బార్నాల సీతారాం మజ్జి వెంకటేష్, సీతానగరం మండల పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులు, పోల సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విశాఖ పాస్‌పోర్ట్ కార్యాలయం ఇక 5జిల్లాలకే పరిమితం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రానికి అప్పగించేశారు. అదే విధంగా గతంలో కేవలం విశాఖ కార్యాలయంలోనే పాస్‌పోర్ట్‌లు ప్రింట్ అయ్యేవి. ఇప్పుడు ఆ 8జిల్లాల పరిధిలోనూ పాస్‌పోర్ట్ ప్రింటింగ్‌ను విజయవాడ కార్యాలయంలోనే చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పాస్‌పోర్ట్ సేవల్నీ విభజించారు. విశాఖ పరిధిలో నిత్యం కనీసం 1300మంది పాస్‌పోర్ట్ కార్యకలాపాలకు వస్తుంటారు.




సేవల్లో లోపాల్ని సరిదిద్దుకునేందుకు మరికొంతమంది వస్తుంటారు. ఈ నేపథ్యంలో విజయవాడలో ఆర్పీవో ప్రారంభం కావడంతో ఇకపై విశాఖలోని కార్యాలయం కేవలం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి (ఉమ్మడి) జిల్లాల పరిధికే పరిమితమైందని సిబ్బంది తెలిపారు. సేవలు మాత్రం యధాతథమేనన్నారు

## నేను ముఖ్యమంత్రి
# కుర్చీలో కూర్చోలేదు!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వివరణ ఇస్తూ, తనపై ఈ విమర్శలకు పాల్పడిన ధూళిపాళ్ల నరేంద్ర బహుశా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి మాట్లాడినట్టు కనిపిస్తోందని అన్నారు. ఎన్టీఆర్ నుంచి పార్టీని, కుర్చుని చంద్రబాబు లాక్కుని, అతనిపై చెప్పులు విసరించిన నైజం చంద్రబాబుదని అట్లాంటి దుర్మార్గమైన ఆలోచన తమ పార్టీలో ఎవరికీ లేదని స్పష్టం చేశారు. సుమారు 5000 కోట్ల రూపాయల విలువైన పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వర్చువల్ విధానంలో చేసేందుకు కార్యక్రమం సెక్రటేరియట్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వివిధ కార్యక్రమాలలో బిజీగా ఉన్నందువలన ఆ బాధ్యతలను తనకు అప్పగించారని అమర్నాథ్ తెలియజేశారు. తాను సమావేశ మందిరంలో కూర్చున్నాను తప్ప, ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదని వివరించారు. ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేని ధూళిపాళ్ల నరేంద్ర చంద్రబాబు నాయుడుపై చేయాల్సిన విమర్శలను తనపై చేశారని అమర్నాథ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ధూళిపాళ్ల నరేంద్ర, చంద్రబాబు నాయుడు కూర్చున్న కుర్చీలోనే కూర్చో లేదా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు అసెంబ్లీకి వచ్చిన బాలకృష్ణ చంద్రబాబు నాయుడు కుర్చీలో కూర్చున్న విషయం ఈ దద్దమ్మ ధూళిపాళ్లకి తెలియలేదా? అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. సుమారు 5000 కోట్ల రూపాయల విలువైన కంపెనీల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను, ఒక మంత్రితో చేయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది అని, అటువంటి ధైర్యం 14 ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు నాయుడుకి ఎప్పుడైనా వచ్చిందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి నాపై నమ్మకం ఉంది కాబట్టే నాతో ఆ కార్యక్రమం చేయించారని, నేను జగన్ మోహన్ రెడ్డి సైనికుడిని. ఆయన ఎక్కడ కూర్చోబెడితే అక్కడ కూర్చుంటాను" అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

ఇవ్వని పథకాలు ఎన్నైనా ప్రకటించచ్చు

ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాల కన్నా, మరిన్ని పథకాలు అధికంగా ఇస్తానని చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ ఇవ్వని పథకాలను ఎన్నైనా ప్రకటించవచ్చని, చంద్రబాబు అండ్ కో ఎన్ని చెప్పినా జనం నమ్మే పరిస్థితి లేదని, జగన్మోహన్ రెడ్డి క్రెడిబులిటీని చూసి ప్రజలు మళ్ళీ ఆయనని ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని అమర్నాథ్ చెప్పారు.

జగన్మోహన్ రెడ్డి నా బాధ్యత చూసుకుంటారు

రానున్న ఎన్నికల్లో మీకు సీటు ఎక్కడ ఇస్తారు? అని విలేకరులు మంత్రి అమర్నాథుని ప్రశ్నించగా, దానిపై ఆయన సమాధానం చెబుతూ, జగన్మోహన్ రెడ్డి నా తలరాత రాస్తారు. తనకు ఏ బాధ్యతలు అప్పగించినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని 15 నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి తనకు డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ పదవిని ఇచ్చారని ఆ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. మంత్రిగా పనిచేస్తేనే రాజకీయాల్లో ఉన్నట్టా? పదవి లేకపోతే లేనట్టా? పార్టీ కోసం పని చేయాల్సిన తన అవసరాన్ని జగన్మోహన్ రెడ్డి గుర్తించే తనకి బాధ్యతలు అప్పగించారని అమర్నాథ్ స్పష్టం చేశారు.

వాలంటీర్ల వ్యవస్థ అత్యంత పటిష్టమైనది

దేశంలో ఎక్కడా లేనివిధంగా అత్యంత పటిష్టమైన వాలంటీర్లను వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు నేరుగా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కరోనా కాలంలో కూడా ప్రజలకు సేవలు అందించిన వాలంటీర్లకు ఇటువంటి ప్రోత్సాహకాలు అందించడం అవసరమని ఆయన అన్నారు. ప్రోత్సాహకాలు అనుకున్న వాలంటీర్లకు మంత్రి అమర్నాథ్ శుభాభినందనలు తెలియజేశారు.

# ప్రణాళికాయుతంగా ఎన్నికల ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**

అనకాపల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ రానున్న పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల సజావుగా జరిపించేందుకు అధికారులందరూ ప్రణాళికాయుక్తంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు గురువారం తన చాంబర్లో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి మురళీకృష్ణతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి నిర్వహించాలన్నారు. పై అధికారుల నుండి వచ్చే ఆదేశాలను అనుసరించి తు.చ. తప్పకుండా ఆచరించాలన్నారు. ముందుగా జిల్లాలోని అధికారులను వారు పనిచేసే శాఖ నిబద్ధతలను బట్టి టీం లుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీరందరికీ 16వ తేదీన శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, వీడియోవీవింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, అకౌంటెంటింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, వీడియో సర్వేలన్స్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్, మొదలైన విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఎన్నికల విధులలో ఉన్న వారందరూ నిబంధనల మేరకు తప్పక నడుచుకోవలసి ఉంటుందని చెప్పారు. ఎటువంటి అనుమానాలకు ఆస్కారమీయకుండా పక్కాగా విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్, ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మత్స్యశాఖ డిడి ప్రసాద్, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమారి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రామ్మూర్తి, డిటి రవికుమార్ తదితరులు పాల్గొన్నా

# వాలంటీర్ల సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం



అనకాపల్లి, ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్‌జిల్లాలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు మూలంగా లబ్ధిదారులందరూ సకాలంలో పథకాలను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రశంసించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల పురస్కార ప్రధానోత్సవంలో ఆయన జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 9223 మంది వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం లేకుండా కుల, మత, వర్గ, ప్రాంతం, పార్టీలకు అతీతంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉంటున్న వాలంటీర్లను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.అంతకుముందు గుంటూరు జిల్లా ఫిరంగిపురం లో ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా వాలంటీర్ల సన్మాన కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ చూశారు.ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ ఛైర్మన్ బొడ్డేడ ప్రసాద్, డిఆర్డిఏ పిడి శశిదేవి, డి ఎల్ డి ఓ అరుణశ్రీ, అనకాపల్లి ఎంపీపీ జి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి మండలం, నాగోటి నాగమణి పరిచయ కార్యక్రమం ముగింపు

భీమునిపట్నం, ఫిబ్రవరి 14,మేజర్ న్యూస్ :ఇండిపెండెంట్ %ఖఎ%నాగోతి నాగమణి గురువారం భీమిలి మరియు తగరపువలస ప్రజా పరిచయ కార్యక్రమం ముగింపు లో భాగంగా తగరపువలస లో గలరాజవరిది రాజావీది , చాకలిపేట, రాంనగర్, చిట్టివలస జూట్ మిల్లీ చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రజా పరిచయ కార్యక్రమం లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముగించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణి చేశారు.

## తడి, పొడి చెత్తకు సంబంధించిన వాహనాలును ప్రారంభించిన ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయం సుందరికరణంలో భాగంగా బొబ్బిలి ప్రాంతానికే ప్రసిద్ధి గాంచిన బొబ్బిలి వీణ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై బొబ్బిలి వీణను ఆవిష్కరణ చేశారు. అనంతరం జగన్నన్న స్వచ్ఛ్ సంకల్పం పథకం లో భాగంగా బొబ్బిలి మున్సిపాలిటీకి మంజూరైన తడి చెత్త,పొడి చెత్త, వాహనాలు ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైస్ చైర్మన్ చెలికాని మురళి, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి, కౌన్సిలర్ లు బొత్స రమణమ్మ, తెంటు పార్వతి, పాలవలస ఉమా, తెర్లి సత్యనారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరగబోయే దేశవ్యాప్త బందును విజయవంతం చేయండి

### అఖిల భారత కార్మిక సంఘాలు పిలుపు



**బొబ్బిలి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** సంయుక్త కిసాన్ మోర్చా. అఖిలభారత కార్మిక సంఘాల ఐక్యవేదికలు ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా బందును విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్ మాట్లాడుతూ అఖిల భారత కార్మిక సంఘాలు ఈనెల 16న గ్రామీణ బందుకు పిలుపునివ్వడం జరిగిందని ఈ బందును పట్టణంలో ఉన్నటువంటి ప్రజానీకం అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భారత ఆహార సంస్థ, కేంద్ర గిడ్డంగుల సంస్థ గిడ్డంగులను ఇప్పటికే ఆదానిలకి కట్టబెట్టిందని ఇప్పుడు వ్యవసాయ రంగం అంతటిని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి చూస్తుందని అన్నారు. ఎంతోమంది రైతులు రుణభారంతో ఆత్మ హత్య చేసుకున్న రైతుల రుణాలను రద్దు చేయని ప్రభుత్వాలు బడా కార్పొరేట్ల 14 లక్షల కోట్ల అప్పులను మాత్రం రద్దు చేశారు. ఇదీ ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధని అన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరను ప్రకటించడం లేదని ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లని తీసుకొచ్చారని ఇవి కార్మికుల శ్రమను ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసే విధంగా ఉన్నాయని వీటిని రద్దు చేయాలని, కనీస వేతనాన్ని 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట. అప్పన్న ఏఐటీయూసీ పట్టణ నాయకులు ఎంపల బాబ్జి. కృష్ణ పాల్గొన్నారు.

# 125 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పతనం ఖాయం: బేబీ నాయనా

**బొబ్బిలి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పతనం ఖాయం అని బొబ్బిలి నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గురువారం తెర్లాం మండలం లోని నందబలగ మరియు హేమ్లెట్ విలేజ్ అయినటువంటి చిన నందబలగ గ్రామానికి సంబంధించి వైసిపి మాజీ సర్పంచ్ వంజల ఆనంద్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటూ వారితో పాటుగా సుమారు 125 కుటుంబాలు ఈరోజు బొబ్బిలి కోటలోకి వచ్చి నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో ప్రస్తుత అధికార వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వీరందరితో పాటుగా నందబలగ టిడిపి ఎంపీటీసీ అక్కేన నూకంనాయుడు ,పెదిరెడ్ల.కాశీనాయుడు ,తెర్లాం మండల పార్టీ అధ్యక్షుడు



నర్సుపల్లి.వెంకటనాయుడు ,తెర్లాం మండలం మాజీ జడ్పిటిసి ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ. భాస్కరరావు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి. సత్యనారాయణ ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# ప్రతి బూత్ స్థాయిలో గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేయాలి

### బొబ్బిలి నియోజకవర్గ బూత్ స్థాయి కన్వీనర్లుతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నియోజకవర్గ బూత్ స్థాయి కన్వీనర్లు తో బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా చేసుకొని బూత్ స్థాయిలో వైసీపీ చేసిన అభివృద్ధి ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. బూత్ స్థాయిలో వైసీపీ పార్టీని గెలిపించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ,




ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు, జెడ్పీటీసీ సంకిలి శాంతి కుమారి,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్ లు విశ్వేశ్వర రావు, దామోదర్ మరియు నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు,పార్టీ అధ్యక్షులు,జెసిఎస్ కన్వీనర్లు,తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

### సంబంధించిన కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి
### : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయం లో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం పథకంను మున్సిపాలిటీలో ఉన్న మురుగు, సెప్టిక్ ట్యాంకు ను శుభ్రపరిచే కార్మికులు తమ పేర్లను వెంటనే నమోదు చేసు కోవాలని మున్సిపల్ కమిషనరు శ్రీమతి ఎల్. రామలక్ష్మి కోరారు. గురువారం మున్సిపాలిటీలో కార్మి కులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కల్పనే ధ్యేయంగా కేంద్రం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. మల, మురుగు శుభ్రం చేసే కార్మికులు, సెప్టిక్ ట్యాంకు డ్రైవర్లు, హెల్పర్లతో పాటు నేటి నుంచి నమస్తే కార్యక్రమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా నిమగ్నమైనవారు కూడా ఈ పథకంలో నమోదు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీరు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# బాకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### జెఏసి నాయకులు డిమాండ్

**బొబ్బిలి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** ఉద్యోగ ,ఉపాధ్యాయ,కార్మిక, పింఛనుదారుల కు ప్రభుత్వం చెల్లించాల్సిన 25 వేల కోట్ల రూపాయల బాకాయిలను తక్షణమే విడుదల చేయాలని జె ఏ సి నాయకులు జె సి రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర జె ఏ సి ప్రకటించిన ఉద్యమ కార్యాచరణ లో భాగంగా బొబ్బిలి తాలూకా జేఏ సి కార్యదర్శి జి రామారావు ఆధ్వర్యంలో గురువారం భోజన విరామ సమయంలో స్థానిక జలవనరుల పర్యవేక్షక ఇంజినీర్ వారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, బాకాయిలు చెల్లించాలని ,12 వ పి ఆర్ సి ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతి ని ప్రకాయించాలని, ప్రభుత్వం మొండి వైఖిరి విడనాడాలని,సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని , ఔట్ సోర్సింగ్ ,కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియ చేశారు. ఈ నెల 27 వ తేదీవరకు ఉద్యమ కార్యాచరణ కొనసాగుతుందని 17 వ తేదీన తాలూకా కేంద్రాలలో




నిర్వహించనున్న ర్యాలీ మరియు ధర్నాను విజయవంతం చేయాల్సినదిగా జలవనరుల శాఖ ఉద్యోగుల నాయకుడు జె ఏ సి సభ్యుడు జి .రామారావు తెలియ చేశారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ సూపర్ డెన్ డెంట్ ఎం. సురేష్ కుమార్,ఎపి సతీష్ కుమార్, బి. శ్రీ లత, జె ఏసీ నాయకులు బంకురు ప్రసాద్, చుక్క శ్రీనివాస రావు, తదితర లు పాల్గొన్నారు.

### అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**చీపురుపల్లి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మండలంలోని కర్లాం పంచాయతీ మోదుగుల పేటలో ఆంజనేయస్వామి కోవెలలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర, స్థానిక సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ బాణాన రమణమ్మ, ఆలయ ధర్మకర్త బాలి లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బానాన శ్రీనివాసరావు, రమణ, ఋషి, శివాలయం డైరెక్టర్ ప్రభాత్ కుమార్, బొంతు తిరుపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు ఆంజనేయ స్వామి దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# కెవిడి ఎంప్లాయిస్, యువత 60,000 ఆర్థిక వితరణ

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** కొండ వెలగాడకు చెందిన కె వి డి ఎంప్లాయిస్, శ్రీ విజయ దుర్గా యూత్ 60వేల రూపాయలు ఆర్థిక వితరణ అందజేశారు. గురువారం కె వి డి ఎంప్లాయిస్, విజయ దుర్గా యూత్ కొండ వెలగాడ కు చెందిన గిరిజాల సత్యవతి కి 50,000 వేలు, బూటి రాముకు 10,000 మొత్తం 60,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే గిరిజాల సత్యవతి కొంతకాలంగా గుండె వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కె వి డి ఎంప్లాయిస్ 40,000/ రూపాయిలు మరియు విజయ దుర్గా యూత్ గ్రూప్ 10,000/ రూపాయలు మొత్తం 50,000/ రూపాయిలు అదే గ్రామానికి చెందిన బూటి రాము కొంతకాలంగా అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బంది పడటం చూసి కె వి డి ఎంప్లాయిస్ 10,000 సహాయం అందజేశారు. అంతే కాకుండా వైజాగ్ లో బాధితురాలు సత్యవతి ఇంటికి వెళ్లి అమౌంట్ అందజేశారు. ఈ సందర్భంగా



సేవా కార్యక్రమాలు చేస్తున్న కె వి డి ఎంప్లాయిస్, యూత్ ను, పెద్దలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## పార్వతీపురం

### అభివృద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను ఉపముఖ్యమంత్రి రాజన్న



**సాలూరు, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మే జనవరి న్యూస్ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సాలూరు నియోజకవర్గం అభివృద్ధి చేయలేదని సాలూరులో జరి గిన బహిరంగ సభలో ఆరోపణ చేశారని సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నా నని ఉపముఖ్యమంత్రి రాజన్న తెలిపారు గురువారం ఉదయం తన నివాస గృహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమ యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాలూరు నియోజకవర్గం ఏమి టి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు సంధ్యారాణి బంజితో పదవులు ఉన్న సమయం లో సాలూరు నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు నాలుగు సార్లుగా ఎమ్మెల్యేగా ప్రజలు అభిమానముతో ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు సాలూరు నియోజక వర్గానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి వంతెనలు రహదారు లు సిసి రోడ్లు రక్షిత మంచినీటి పథకాలు మంజూరు చేయించి అభివృద్ధి చేశానని సవాల్ చేశారు సమాధానం చెప్పడానికి తెలుగుదేశం నాయకులు వస్తే బోసు బొమ్మ సెంటర్ వద్ద గాని పత్రిక విలేకరులు సమక్షంలో ఆధారాలతో అభివృద్ధిపై శ్వేత పత్రం సిద్ధముగా ఉందని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సహకారముతో నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించానని అన్నారు సాలూరు కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ వంద పడకలు ఆసుపత్రికి నిధులు మంజూరు చేయించానని అన్నారు గిరి శిఖర పంచాయతీలకు రహదారి సౌకర్యం సిసి రోడ్లు మంజూరు చేయించాం సాలూరు పాచిపెంట మక్కువ మెంటాడ మండలాలలో వంతెనలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసామని రాజన్న తెలిపారు లోకేష్ మా నాయకుడు మజ్జి శ్రీనివాసరావు పై ఆరోపణలు చేశారని ఖండించారు జిల్లాలో సత్యనారాయణ శ్రీనివాసరావు మా నాయకులని వారు ప్రజలకు ఉపయోగపడే పనులు చెబితే చేస్తామని అన్నారు ఈ కార్యక్రమానికి వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు వైకాపా సాలూరు పట్టణ నాయకులు సూరిబాబు గిరి రఘు రాపాక మాధవరావు సర్పంచ్ లచ్చయ్య పాల్గొన్నారు.

### దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద వెలిసినటువంటి అతి పురాతనమైన శ్రీ కోదండ సీతారామస్వామి ఆలయం లో దాతల సహకారంతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. పట్టణానికి చెందిన ప్రముఖ దాత గోవింద బాల సహకారంతో ఆలయంలోని దక్షిణ ద్వారానికి సంబంధించి శాశ్వత పద్ధతిన రేకు షెడ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులను ప్రసాదరావు పర్యవేక్షణలో పూర్తి చేస్తున్నారు. అతి పురాతనమైన సీతారామ ఆలయంలో ఇప్పటికే దాతలు సహకారంతో మండప నిర్మాణం, గచ్చులు, మంచినీటి ఏర్పాట్లు గతంలో చేశారు ప్రస్తుతం దక్షిణ ద్వారం వైపు షెడ్డు నిర్మాణం జరుగుతుంది. ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని దాతలు సహాయ సహకారాలు అందిస్తే పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు.

### సూర్య పీఠంలో స్కంద షష్టి పూజలు



**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** స్థానిక సూర్య పీఠం లో మాఘ మాస సందర్భంగా జరుగుతున్న యాగంలో భాగంగా రెండో రోజు గురువారం స్కంద షష్టి నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు జరిగాయి. భాగంగా ఆదిత్య పంచాయానం, శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్య అభిషేకం సహస్ర కలశార్చన, తో పాటు 108 కళాశాలతో అభిషేకం, మహారుద్రయానం ,36 సూర్య మూలమంత్ర పారాయణం తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరాగా, వేద పండితులు వేమకోటి వివేకానంద శర్మ, ధరణి శర్మ ,ఉమా శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎన్నికలవేళ పోలీస్ శాఖ జర అప్రమత్తం

### - ఎన్నికల కోడ్ నుండి పరి సమాప్తి వరకు శాఖదే కీలక బాధ్యత
### - కలెక్టర్, ఎన్నికల జిల్లా అధికారి నిశాంత్ కుమార్

**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల్లో పోలీస్ శాఖ పాత్ర అత్యంత కీలకమని వారి చర్యలు నిష్పక్షపాత ఎన్నికలకు పారదర్శక పోలింగ్కు అద్దంలో నిలుస్తాయని శాఖాపరమైన చిత్తశుద్ధి ఫలితాలు సాధారణ ఎన్నికల్లో ప్రతిబింబిస్తాయని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల పర్యవేక్షకులు నిశాంత్ కుమార్ అభిప్రాయపడ్డారు. గురువారం ఉదయం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పార్టీ సమక్షంలో రానున్న ఎన్నికలకు విధుల్లో హాజరుకానున్న పార్వతీపురం పాలకొండ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిఐలు ఎస్సైలతో ఎన్నికల నిర్వహణ సంబంధిత కార్యక్రమాలపై అవగాహన సమావేశాన్ని చేపట్టారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈవీఎంలు రాజ్యాంగ వ్యవస్థకు అని వాటి పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషన్ నిబంధనల మేరకు ఏర్పడ్డ అన్ని సమస్యలు ఆదిలోనే పరిష్కరించి సజావు ఎన్నికలకు పూనుకోవాలని తెలిపారు. ఎన్నికల నిబంధన వల్ల అన్ని వివరాలు క్రోడీకరించి ఉంటాయని చేయాల్సినవి చేయకూడని వివరాలను సమగ్రంగా విశ్లేషించుకొని అవగాహన పరుచుకొని నిష్పక్షపాత ధోరణితో పారదర్శక ఎన్నికలను జరిగే విధంగా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి కోడు అమల్లోకి వస్తుందని పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని నామినేషన్ల సమయంలో బందోబస్తు నుండి పోలింగ్ వరకు తగు జాగ్రత్తలు తీసుకొని జిల్లాలో సమస్య ఆత్మక అతి సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి గత అనుభవాల దృశ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



ఎన్నికల నిబంధనలు తూచా తప్పక పాటింపు జరగాలి.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్...

సాధారణ ఎన్నికల వేళ పోలీస్ శాఖ పరంగా కీలక బాధ్యత ఉంటుందని కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత పూర్తి కార్యకలాపాలు ఎన్నికల నిబంధన వలిమేరకు అమలు జరిగేలా శాఖ పరంగా ముందుకు పోవాలని అన్నారు. శాంతి భద్రతలు కాపాడడంతో పాటు ఎన్నికల ప్రక్రియ ఆద్యంతం ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెనువెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వివిధ రాజకీయ పార్టీల ఆరోపణలు ప్రతి ఆరోపణలు ఎన్నికల నిర్వహణ పై జరగకుండా పారదర్శక ఎన్నికకు అంతా కట్టుబడి ముందుకు పోవాలని ఎక్కడ నిబంధనలు పార్టీలు ఇతరత్రా వ్యవస్థలు అతిక్రమిస్తే మొహమాటం లేకుండా అడ్డుకోవాలని జిల్లాలో పారదర్శక ఎన్నికకు పోలీస్ శాఖ పరంగా అన్ని చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ జి కేశవరావు నాయుడు డి.ఎస్.పి మురళీధర్ పార్వతీపురం పాలకొండ సిఐలు ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మా అభ్యర్థి బగ్గు రమణమూర్తి : నియోజకవర్గం ప్రజలు



**సారవకోట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం లో ఏ నోటావిన్న మాజీ శాసనసభ్యులు నియో జకవర్గం ఇంచార్జి బగ్గు రమణ మూర్తి పేరు వినిపి స్తుంది బగ్గు రమణ మూర్తి శాసనసభ్యులుగా ఉన్న పుడు సారవకోట మండలం లో బొంతు ఎత్తి పోతల పథకములో చాలా కృషి చేసారు అలాగే నియోజకవర్గం అభివృద్ధి కై రమణమూర్తి చాలా కృషి చేసారని ఆ మండల ప్రజలు చెబుతు న్నారు ఐతే 2014నుండి 2019వరకు నియోజకవర్గం ప్రజల కోసమే ఆయన పనిచేయడం జరిగింది అని రహదారుల కోసం చాలా కృషి చేసారని మండల ప్రజలు చెబుతున్నారు ఈ రోజు నరసన్నపేట నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే అది బగ్గు రమణమూర్తి చలువే అని మండలం ఓటర్లు చెబుతున్నారు ఈ సారి రమణమూర్తి కి నరసన్నపేట నియోజకవర్గం నుండి టికెట్ ఇస్తే బంపర్ మేజారిటీతో రమణమూర్తి అనేనెను శాసనసభ్యులుగా ప్రమాణ చేస్తున్నాను అనే విదంగా గెలిపించుకుం టామమని స్థానిక కార్యకర్తలు నియోజకవర్గం ఓటర్లు చెబుతున్నారు ఈ నరసన్నపేట నియోజకవర్గానికి బగ్గు రమణమూర్తి భరోసా అని నియోజకవర్గ ప్రజలు భరోసా ఇచ్చారు రమణమూర్తి కి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని స్థానిక ప్రజలు ఓటర్లు కోరుకుంటున్నారు కాబట్టి స్థానిక ఓటర్ల నిర్ణయం తీసుకోవాలని టీడీపీ అధినేతను బగ్గు రమణమూర్తి నే నరసన్నపేట నియోజకవర్గం టికెట్ ఇవ్వాలని కోరుకుంటున్నారు.

# లోక కళ్యాణం కోసమే రాజశ్యామల యాగం

**- విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల్లో స్వరూపానందేంద్ర**

**లోక కళ్యాణం కోసమే రాజశ్యామల యాగం**

**- విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల్లో స్వరూపానందేంద్ర**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్** :ఉపాసనాపరంగా తంత్ర విధానంలో అర్చనా విధులు అందుకుంటున్న రాజశ్యామల అమ్మవారు యావత్ భారతావనిలో విశాఖ శ్రీ శారదాపీఠంలోనే కొలువుదీరి ఉందని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి పేర్కొన్నారు. సప్తశతిలో అనేక రూపాల్లో అనుగ్రహిస్తున్న అమ్మవారు ప్రజలకు శక్తిని, బుద్ధిని, సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరుకుంటున్నానని తెలిపారు. తెలుగు రాష్ట్రాలపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని, లోక కళ్యాణం జరగాలని ఆకాంక్షిస్తూ రాజశ్యామల యాగం నిర్వహిస్తున్నామని తెలిపారు. విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మహారుద్ర సహిత రాజశ్యామల యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడారు. పీఠం వార్షిక మహోత్సవాల్లో యాగాలు, హోమాలు, జపాలు, అభిషేకాలు, పారాయణ వంటి వైదిక కార్యక్రమాలను విశేషంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పండితోత్తములు ఎందరో ఉత్సవాల నిర్వహణలో పాల్గొంటున్నారని చెప్పారు. వార్షికోత్సవాల్లో పాల్గొని జగన్మాత రాజశ్యామల అమ్మవారి ఆశీస్సులను అందుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు.

**ఉత్సవాలకు అంకురార్పణ**

వైదిక ఆచారాల మధ్య విశాఖ శారదాపీఠం వార్షిక మహోత్సవాలకు అంకురార్పణ జరిగింది. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల సమక్షంలో గణపతి పూజతో ఉత్సవాలకు పండితులు శ్రీకారం చుట్టారు. ఐదు రోజులపాటు సాగే మహారుద్ర సహిత రాజశ్యామల యాగాన్ని



పండితోత్తముల సమక్షంలో అగ్నిమధనం చేసి ప్రారంభించారు. మేధా దక్షిణామూర్తి, రాజశ్యామల అమ్మవారి విగ్రహాలకు విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పారాయణ మహాయజ్ఞంలో భాగంగా భక్త బృందాలు, భజన మండళ్ళు కనకధార స్తోత్రాన్ని పారాయణ చేసాయి. ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ లక్ష్మీ గణపతి, దక్షిణామూర్తి హోమాలను చేపట్టారు

**నేడు శ్రీశైలం దేవస్థానంచే మల్లికార్జున కళ్యాణం**

విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలు వేదికగా విశిష్ట కళ్యాణోత్సవాలను నిర్వహిస్తున్నారు. 16వ తేదీ శుక్రవారం శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్ల కళ్యాణాన్ని చేపడుతున్నారు. అలాగే 17వ తేదీ శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం జరుగుతుంది. 18వ తేదీ ఆదివారం వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఉంటుంది. ఆయా దేవస్థానముల నుండి తరలివచ్చిన పండితులే స్వయంగా ఈ కళ్యాణోత్సవాలను నిర్వహిస్తారు. సాయంత్రం ఆరు గంటలకు



ప్రారంభమయ్యే కళ్యాణోత్సవాల్లో భక్తులంతా పాల్గొనాలని పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పిలుపునిచ్చారు

## వయోశ్రీ యోజన పథకం ద్వారా
# వయోవృద్ధులకు చేయూత



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్** :రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకం ద్వారా వయోవృద్ధుల జీవితాల్లో సంతోషాలను నింపేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల పేర్కొన్నారు. గురువారం నగరంలో గ్రాండ్ బే హోటల్ లో నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల మాట్లాడుతూ వయోవృద్ధులకు ఉద్దేశించిన పథకం... రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకమని అన్నారు. వయో వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని బిపిఎల్ పరిధిలోకి వచ్చే వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధాని గా నరేంద్ర మోడీ పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని అందులో భాగంగానే రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకమని అన్నారు. వృద్ధులకు వున్న అవసరాలు తీర్చాల్సిన అవసరం వుందని, దారిద్ర్య రేఖకు దిగువనున్న సీనియర్ సిటిజన్లలకు కేంద్రప్రభుత్వం భౌతిక సహాయాలు మరియు జీవన పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. ముందుగా గుర్తింపు శిభిరాలను ఏర్పాటు చేసి అర్హులైన సీనియర్ సిటిజన్లలను గుర్తించడం జరుగుతుందని, వారికి అవసరాల మేరకు కళ్లద్దాలు, వీల్ చైర్స్, వినికిడి మిషన్లు, కృత్రిమ ధంతాలు, ట్రైపాడ్, ఊతకర్ర తదితరాలను ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫేక్చరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) సంస్థ ద్వారా గుర్తించిన లబ్దిదారులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.ఇందుకు 60 సంవత్సరములు పై బడిన భారతీయ వయోవృద్ధులు, నెలకు 15వేల రూపాయలు మించకుండా ఆదాయం కలిగిన వయో వృద్దులు అర్హులన్నారు. అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే కేంద్రప్రభుత్వం లక్ష్యమని, పెద్దలను గౌరవించుకోవడం మన సంప్రదాయమని పిల్లలు, పెద్దలు ఒకటే కావున వారిపట్ల శ్రద్ధచూపడం ఎంతో అవసరమన్నారు. ముందుగా రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎండీ కుమార్ రాజా , విభిన్న ప్రతిభావంతుల శాఖ విశాఖపట్నం సహాయ సంచాలకులు మాధవి, విజయనగరం సహాయ సంచాలకులు జగదీష్, సీనియర్ సిటిజన్ల సంఘం ప్రతినిధులు వెంకట్రావు, మంగపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్లతో కేంద్ర మంత్రి ముచ్చటించారు .

## పద్మనాభం మండలంలో
## కాళ్ల నగేషకుమాకర్ వైసీపీ కి రాజీనామా

**టీడీపీలోకి చేరిడానికి మంతనాలు**

**లోకేషబాబు ఆధ్వర్యంలో చేరడానికి జనసమీకరణ**



**పద్మనాభం, ఫిబ్రవరి15, మేజర్‌న్యూస్:** .పద్మనాభం మండలంలో మద్ది గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కాళ్ల నగేషకుమార్,పద్మనాభం మండల మాజీ ఎంపీపీ కె.పద్మ, గ్రామ మాజీ సర్పంచ్ కాళ్ల సత్యవతి వైసీపీకి రాజీనామ చేసినట్లు గురువారం తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగేషకుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం పార్టీలో చేరినప్పటి నుండి తమకు సముచిత స్ధానం గాని ,గౌరవం గాని లభించకపోవడం వల్ల వైసీపీకి రాజీనామ చేసి నట్లు ఆయన తెలిపారు. తమను పట్టించుకొనే నాదులే లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అయతే తమ రాజీనామా పత్రంను రాష్ట్ర అధిష్టానానికి పంపించారని ఆయన చెప్పారు. గతంలో నగేషకుమార్ మండల టీడీపీ అధ్యక్షుడిగాను,కాళ్ల పద్మ ఎంపీపీ గాను, కాళ్ల సత్యవతి గ్రామ సర్పంచిగా పనిచేసారు. గతంలో జరిగిన స్ధానిక సంస్థల ఎన్నకల ముందు కొన్ని అనివార్య కారణాల వల్ల టీడీపీకి రాజానామ చేసి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. అప్పటి నుండి నిన్నటి వరకు వైసీపీలో కొనసాగారు. అయితే తమ అభిమానులు అభీష్టం మేరకు త్వరలో ఏదైనా పార్టీలో చేరుతారని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఈనెల 17వ తేదీన తగరపువలసలో జరగనున్న లోకేషబాబు ఎన్నికల శంఖారావం సభలో టీడీపీలో చేరడానికి నగేషకుమార్ గ్రామాలలో జనసమీకరణ చేస్తున్నట్లు సమాచారం.

## దక్షిణ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి !

**జీవీఎంసీ కమిషనర్ కోరిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్** : తమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ శ్రీకాంత్ వర్మ ని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. గురువారం ఆయన ఛాంబర్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ స్వామి ఆలయ ఘాట్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి స్థానికులకు, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే జగదాంబ జంక్షన్ నుండి పాతపోస్ట్ ఆఫీస్ వరకు నిర్మాణం అవుతున్న 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయడం వలన అక్కడి చిరు వ్యాపారులకు దుకాణదారుల ఇబ్బందులు తొలగుతాయన్నారు. అలాగే వాహన రాకపోకలు, స్థానికులు ఎన్నో ఏళ్లుగా ఉన్న కళ నెరవేరుతాయని వెల్లడించారు. అలాగే దక్షిణ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అన్నారు. సీసీ రోడ్స్, డ్రైన్స్, స్మశాన వాటికలు అభివృద్ధి తో పాటు వాటర్ సప్లై లైన్స్ క్లియర్ చేసి స్థానిక ప్రజలకు మేలు



జరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలు మేరకు సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందివ్వడమే వైసిపి ప్రభుత్వం ధ్యేయమన్నారు.

## ఘనంగా టర్నర్స్ చౌల్ట్రీ
# ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**

**దేవుని ఆశీస్సులు, ప్రజల దీవెనలతో మళ్లీ వచ్చేది రామ రాజ్యమే**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్** :టర్నర్స్ చౌల్ట్రీ ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. కార్యనిర్వాహణ అధికారిణి ఎస్ ప్రశాంతి లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ధర్మకర్తలి మండలి చైర్మన్ గా దశ మంతుల మాణిక్యాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారి తో పాటు మరొక ఐదుగురు సభ్యులగా నియమించారు. దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన ప్రమాణ స్వీకారం జరిగింది.. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి నిస్వార్థంగా సేవలందించి, సన్మార్గంలో నడిచే మంచి వ్యక్తులను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరి సమక్షంలో టర్నర్స్ చౌల్ట్రి ట్రస్ట్ బోర్డ్ మరింత అభివృద్ధి చెందే విధంగా సేవలందించాలని ఆకాంక్షించారు. 2024 ఎన్నికల్లో మళ్లీ వైసిపి అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు రామరాజ్యాన్ని అందించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగనన్న పై దేవుని ఆశీస్సులు ఉండాలని కోరారు. చైర్మన్ దశమంతుల మాణిక్యాలరావు తో పాటు ట్రస్ట్ బోర్డు సభ్యులుగా కోరాడ సురేష్, కడితి రమణమ్మ, ఎస్ సత్యవతి, దొడ్డి పైడి రత్నం, అడివారం సూరిబాబు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరికి వైసిపి కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అభిమానులు శాలువాలు పూలమాలలు వేసి సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన జేసీ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్** : వార్డు సచివాలయాల్లో జరుగుతున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా జాయింట్

**తాడిచెట్లపాలెం, నర్సింహనగర్ సచివాలయాల ఆకస్మిక తనిఖీ**

కలెక్టర్ కె. మయూర్ అశోక్ పరిశీలించారు. గురువారం కైలాసపురం డీఎల్బీ గ్రౌండ్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తిరుగు పయాణంలో తాడిచెట్లపాలెం, నర్సింహనగర్ వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు, సచివాలయ సిబ్బందికి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని చేశారు. ఎంత సమయం పడుతుంది అనే అంశాలపై ఆరా తీశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం అక్కడకు వచ్చిన కొంతమంది లబ్దిదారులతో జేసీ మాట్లాడారు. ఈ క్రమంలో వివిధ ప్రగతి నివేదికలను పరిశీలించారుఆయన వెంట జోనల్ కమిషనర్, సీతమ్మధార తహశీల్దార్, ఇతర అధికారులు ఉన్నారు.

## ఎన్నికల నియమావళి పై అవగాహన అవసరం

**- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.**



అనకాపల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాలో 158 సెక్టర్లు గా విభజించి పోలీస్ అధికారులను కేటాయించారు. ఈ సెక్టర్ లలో సంబంధిత అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్టర్ పరిధిలోని గ్రామాల్లో పటిష్ట చర్యలు చేపట్టేందుకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ వారి ఆధ్వర్యంలో దఫదఫాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సెక్టర్ అధికారుల విధులు, బాధ్యతలు తెలియజేశారు. దీనికి సంబంధించి సెక్టర్ పోలీస్ ఆఫీసర్లు ఎంతవరకు అవగాహన పెంపొందించుకున్నారనే విషయమై వ్రాత పరీక్ష నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలో హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్సైలు ఈ రాత పరీక్షలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ముందస్తుగా సెక్టర్ పోలీస్ అధికారులకు తమ పరిధిలోని గ్రామాల్లో వారు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా ఎన్నికలు సజావుగా జరిగేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, ఎస్సైలు నాగ కార్తీక్, సావిత్రి, దివ్య, జిల్లా లోని సెక్టర్ ఇంచార్జ్ అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్‌టి ఎస్ రోడ్డులో పరిశుభ్రతా పనులు చేపట్టండి

**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్** :- నగరంలోని బి.ఆర్.టి.ఎస్ రోడ్డు పరిశుభ్రత పనులు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 8వ జోన్ 94, 97 వార్డులలో బి ఆర్ టి ఎస్ రోడ్డు, కృష్ణా నగర్, చినముసిడివాడ, శారదపీఠం రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బి.ఆర్.టి.ఎస్ రోడ్డు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, రోడ్డు మార్జిన్ లలో వ్యర్థాలు లేకుండా చూడాలని, కృష్ణానగర్ ఫుట్ పాత్ బ్రిడ్జి పాదచారులకు నడిచేందుకు ఇబ్బందులు లేకుండా ర్యాంప్ తో పాటు చిన్న చిన్న మరమత్తులు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమావతిని ఆదేశించారు. అలాగే బి.ఆర్.టి.ఎస్ శారదాపీఠం రోడ్డు లోని సెంటర్ మీడియన్ లలో మొక్కలు ఆకర్షణీయంగా గుబురుగా ఉండే విధంగా తక్షణమే నాటాలని, వాటి సంరక్షణ కొరకు టెండర్ పిలవాలని సహాయక ఇంజనీర్ సురేష్ ను ఆదేశించారు. ఫుట్ పాత్ పక్కన, ఖాళీ ప్రదేశాలలో వ్యర్థాలు, భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని, బి.ఆర్.టి.ఎస్ బస్ స్టాప్ వద్ద పరిశుభ్రంగా ఉండే



విధంగా చూడాలని, సెంటర్ మీడియన్ లలో మొక్కలను అందంగా తీర్చిదిద్దాలని, పెద్ద చెట్లకు అవసరం లేని చోట్ల టీ గార్డులను తొలగించాలని, ప్రకటనకు సంబంధించి అతికించిన పోస్టర్లను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారుఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీర్ రమణమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటేశ్వరరావు ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పాత ఫించను పునరుద్దరణపై హామీ**

**ఇచ్చే పార్టీ కే ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘాల మద్దతు**



**పద్మనాభం, ఫిబ్రవరి15,మేకర్ న్యూస్:** పాత ఫించను పునరుద్దరణపై హామీ ఇచ్చే పార్టీకే రానున్న ఎన్నికలలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల మద్దతు ఉంటుందని జిల్లా యు టి ఎఫ్ .కార్యదర్శి ఉప్పాడ రాము అన్నారు. గురువారం మండల కేంద్రమైన పద్మనాభంలో మండల యు.టి.ఎఫ్.అధ్యక్షుడు ఎన్.నారాయణరావు,ప్రధాన కార్యదర్శి కోలా సన్యాసిరావు ఆధ్వర్యంలో ఓటు ఫర్ ఓల్డ్ ఫించను గోడ పత్రికను అవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఉద్యోగిగా జీవితకాలం సేవలందించి పదవీవిరమణ తరువాత భద్రతకోసం పోరాడి సాధించుకొన్న పాత ఫించనను రద్దుచేసి సి.పి.ఎస్, జి.పి.ఎస్.అంటూ చెలగాటం ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ స్థితిలో రానున్న ఎన్నికలలో ఏ పార్టీ అయితే పాత ఫించనను పునరుద్దస్తామని స్పష్టమైన హామీతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకాలలో పాత ఫించను అంశం కూడా ఉంటుందని ఎవరు హామీ ఇస్తారో వారికే ఓట్లు వేయాలని ప్రజలకు చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. గౌరవ అధ్యక్షుడు బోని చిన్నారావు,కోశాధికారి ఎం.వి.వి.ఎస్.రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 10, 11 వార్డులలో జీవీఎంసీ అదనపు కమీషనర్ ఆకస్మిక తనిఖీ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్** :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్ గురువారం 2వ జోన్ 10, 11 వార్డుల పరిధిలోని ఇందిరానగర్, బిసి కాలనీ, రవీంద్ర నగర్ తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ సందర్శిస్తూ పారిశుధ్య నిర్వహణ, క్లాప్ వాహనాలు డోర్ టు డోర్ చెత్త నిర్వహణపై స్థానిక ప్రజలను ఆరా తీయగా, పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ చెత్త తీసుకొని వెళ్తున్నారని స్థానిక ప్రజలు అదనపు కమిషనర్ కు తెలియజేశారు.ప్రతిరోజు నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని, రోడ్లు, కాలువలు ప్రతిరోజు శుభ్రపరచాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఇందిరానగర్ అటవీ ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్ లోని చెత్తను వెంటనే తొలగించాలని ఏ.ఎం.ఓ.హెచ్ కిషోర్ ను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పైన, స్థానిక ప్రజలు కాలువలలో వ్యర్థాలు వేయకుండా వారికి నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బీసీ కాలనీలో లీకులు వలన త్రాగునీరు వృధాగా పోవడం గమనించి, తాగునీటి విభాగం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తాగునీరు వృధాగా మురికి కాలువలోకి పోవడంతో పాటు చాలా చోట్ల లీకులు ఉన్నాయని వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జోనల్ కమీషనర్ డి.లక్ష్మిని ఆదేశించారు.

## దేశం వ్యాప్తంగా 200ప్లస్ సేల్స్ టచ్పాయింట్లు

**విశాఖపట్నం , ఫిబ్రవరి 15 మేజర్‌న్యూస్ ,**: రెండేళ్లలో లక్ష విక్రయాలను అధిగమించిన అనంతరం స్కోడా ఆటో ఇం డియా అత్యధికంగా విక్రయమైన తన ఫైవ్-స్టార్ సేఫ్, క్రాష్- టెస్టెడ్ సెడాన్ స్లావియా స్టైల్ ఎడిషన్ ను పరిచయం చేస్తోంది. ఈ సందర్భంగా ఉత్పత్తి గురించి స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ స్లావియా స్టైల్ ఎడిషన్ ను వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తయారు చేశామని తెలిపారు. టాప్-ఆఫ్-ది-లైన్ స్టైల్ వేరియంట్ ఆధారంగా తయారు చేశామని, కేవలం 500 యూనిట్లలో చాలా పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉంటుందన్నారు. మొత్తం 500 7-స్పీడ్ డీఎస్జీ ఆటోమే టిక్ గేర్బాక్స్ జతచేయబడిన 1.5 టీఎస్ఐ ఇంజిన్ ప్రత్యేకంగా వస్తాయి, ఈ 500 కార్లలో ప్రతి ఒక్కటి కూడా క్యాండీ వైట్ లేదా బ్రిలి యంట్ సిల్వర్ లేదా టోర్నాడో రెడ్ పెయింట్ ఆప్షన్లతో మాత్రమే ఉంటుందన్నారు. వినియోగదారునికి తక్కువ నిర్వహణ ఖర్చులను మెరుగు పరిచేందుకు అనేక నిర్వహణ, సేవా ప్యాకేజీలతో వస్తుందన్నారు. భారత దేశం వ్యాప్తంగా 200ప్లస్ సేల్స్ టచ్పాయింట్లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

**విశాఖ ఉత్తర నియోజకవర్గంలో నూతన**

**బస్‌బే బస్ షెల్టర్ ను ప్రారంభించిన - కె.కె రాజు**




అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 14,44,45 వార్డులు పరిధిలో నేషనల్ హైవే అక్కయ్యపాలెం జంక్షన్ (నార్త్%డసౌత్),పోర్టు హాస్పిటల్ జంక్షన్ (నార్త్‌సౌత్) వద్ద 1కోటి 7లక్షల 6వేలు రూపాయల వ్యయంతోలి నూతనంగా నిర్మించిన నాలుగు "బస్ బే" బస్ షెల్టర్లు ప్రారంభోత్సవం కార్యక్రమం ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్,14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు గారు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి,రిబ్బను కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రమణమ్మ,ఉమా మహేశ్వరరావు,సీనియర్ నాయకులు కిరణ్ రాజు, హరిపట్నాయక్,హాబీబ్,కె.సత్యనారాయణ,సీతారాములు,గోపి,కన్నప్పుడు,నాగరాజు,గణపతి,ఆది లక్ష్మీ,పైడిశ్రీను,ప్రసాద్,శ్రీరామ్మూర్తి, లింగేశ్వరరావు, నాయుడు, వెంకటరావు,బసీర్,ముస్తఫా,తులసి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకి నివాళి ,అర్పించిన భీమిలి జనసేన ఇ సందీప్ పంచకర్ల

**ఆనందపురం,ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**జమ్మూ కాశ్మీర్ పుల్వామా దాడిలో అమరులైన 40 మంది వీర సైనికులకు భీమిలి జనసేన పార్టీ రూరల్ కార్యాలయం ఆనందపురం మండల కమిటీ నాయకులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీతోపాటు ఘన నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ సందీప్ పాల్గొని వారి యొక్క త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా రూరల్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శి మజ్జి శ్రీను, వార్డ్ అధ్యక్షులు శీను బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ఉపాధ్యక్షులు బాలు, జాన కృష్ణ,కార్యదర్శులు గోవిందు, ఆల్తిరాజు, నాయుడు, రాంపల్లి సురేష్, అప్పలరాజు, లోడగల సురేష్, జనసైనికులు పాల్గొన్నారు.

